అంతులేని వింత శిక్ష!

సుసర్ల సర్వేశ్వరశాస్త్రి

"సార్! లీడింగ్ అడ్వకేట్ పార్వతీశం గారు మీతో మాట్లాడాలంటున్నారు."

ఏదో మాగజయిన్ చదువుతున్న శ్రీనాథ్, అసిస్టెంట్ మాటి గొంతు విని తల పైకెత్తాడు.

"రమ్మను" పుస్తకం పక్కన పెట్టాడు శ్రీనాథ్.

పార్వతీశం లోపలికొచ్చాడు. అతని వయసు యేభై సంవత్సరాల లోపు వుంటుంది. మనిషి అంత బలవంతుడూ కాడు, మరీ బలహీనుడు కాడు. వయిట్ పాంటు మీద వయిట్ షర్టు టక్ చేసి, నల్లని కోటు ధరించాడు. శ్రీనాథ్ కు యెదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"మీలాంటి లీడింగ్ లాయర్ నా దగ్గరకు రావడం ఆశ్చర్యంగానే వుంది. నేను మీకు యే విషయంలో సహాయం చెయ్యగలను?"

శ్రీనాథ్ మాటలు వింటూ పేలవంగా నవ్వాడు అతను.

"పైవాళ్ళ కేసులు అవలీలగా వాదించి, గెలిపించ గలిగి ధైర్యం చెప్పగల నాకు, నాకు సంబంధించిన కేసులో ధైర్యం చిక్కబట్టుకోలేకపోతున్నాను. మా అబ్బాయి రమణ్ రెండురోజులనుంచి కనిపించడంలేదు. సాయంకాలం షికారుకని వెళ్ళినవాడు తిరిగి ఇంతవరకూ ఇంటికి రాలేదు.

సాధారణంగా యెక్కడికైనా వెళితే చెప్పే వెళ్లేవాడు. అర్జెంటుగా వెళ్ళవలసి వస్తే కబురు చేయడమో లేకపోతే టెలిగ్రాం యివ్వడమో చేసేవాడు. ఈ మాటు ఏదీ జరగలేదు. అందుకే కంగారుగా వుంది. వాడి ఆచూకి తెలుసుకోవాలి."

పార్వతీశానికొక సిగరెట్ ఆఫర్ చేసి తనొకటి వెలిగించాడు శ్రీనాథ్.

"మీవాడు యేం చేస్తున్నాడు?"

"ఎం. కాం. చదువుతున్నాడు."

"మీరు అనవసరంగా కంగారుపడుతున్నారేమో? అర్జెంటు పనిమీద వెళ్ళినా టెలిగ్రాం ఇవ్వడానికి తగిన సమయం దొరకలేదేమో?"

"అంత అర్జంటుగా వెళ్ళదగిన ఇంటిపనులు ఏమీ లేవు. వాడి ఫ్రెండ్సునందరినీ యెంక్వయిరీ చేసాను. వాళ్ళ పనిమీదకూడా వెళ్ళలేదట. ఎంత అర్జంటయినా యెవరికీ చెప్పకుండా వెళ్ళివుండడం వింతగానే వుంది..."

"మీవాడ్ని యెవరైనా యెత్తుకుపోయి వుంటారని అనుకోడానికి యేమైనా కారణాలున్నాయా?"

"వృత్తిపరంగా నా క్లయింటు గెలుపొందితే అవతల పక్షంవారికి నేను శత్రువు నేకదా? అయితే ఇన్నేళ్ళ

సర్వీసులో యెటువంటి దుర్ఘటనా జరగలేదు.''

''సరే మీ కేసు టేకప్ చేస్తున్నాను. మీకేమైనా వివరాలు, విషయాలు తెలిస్తే ఫోను చెయ్యండి. రమణ్ ఫోటోతోబాటు అతన్ని గుర్తించడానికి వీలుగావుండే గుర్తులు, ఇతర వివరాలు, మా వారికి అందచెయ్యండి. మీరు పోలీసు రిపోర్టు యిచ్చారా?'' అడిగాడు శ్రీనాథ్.

''ఇచ్చాను'' అంటూ వారికి అన్ని వివరాలూ అందజేసి వెళ్ళిపోయాడు పార్వతీశం.

అతడిచ్చిన వివరాలు, ఫోటో క్షుణ్ణంగా పరిశీలించారు ఇద్దరూ.

''సాధారణంగా రమణ్‌లాంటి యువకులు కనిపించకుండా ఉండడానికి కారణాలు యేమై ఉంటాయో చెప్పు'' సిగరెట్ పొగ వదులుతూ అడిగాడు శ్రీనాథ్.

''లవ్ వ్యవహారాల్లో తల దూర్చి ప్రేయసితో ఎంజాయ్‌మెంటుకోసం ఇంట్లో చెప్పకుండా వెళ్ళవచ్చు. లేదా కాలేజి వ్యవహారాల్లో అవసరంపడి అర్జెంటుగా వెళ్ళివుండవచ్చు...'' అన్నాడు హరి.

''వెరీగుడ్! ఈ రెండింటిలోనూ యే కారణంచేతనైనా అర్జెంటుగా రమణ్ వెళ్ళవలసి వచ్చిందా? పార్వతీశంగారివల్ల జైలుపాలయిన వారెవరైనా పగ తీర్చుకోడానికి యీ పని చేశారా? అదే జరిగివుంటే గత సం॥ లోపు అతనివల్ల జైలుశిక్షపడి విడుదలైనవాళ్ళ వివరాలు కనుక్కొని ఎంక్వయిరీ చెయ్యాలి.

''నేను ఎస్.ఐ. సుందరాన్ని కలిసి యీ విషయాలన్నీ తెలుసుకుంటాను. నువ్వు కాలేజికి వెళ్ళి వివరాలు సేకరించు,''

"ఓకే బాస్!" అంటూ స్కూటర్ యెక్కి వెళ్ళిపోయాడు హరి.

మరో ఐదు నిముషాల్లో శ్రీనాథ్ కూడా తన వాహనంపై బయలుదేరాడు.

2

"రమణ్ గురించి మాకూ పార్వతీశంగారు రిపోర్టు ఇచ్చారు. కాని ఇంతవరకూ యెటువంటి ఆచూకీ తెలియలేదు. మీరు రంగంలోకి దిగారంటే మేం నిశ్చింతగా వుండవచ్చు" అన్నాడు ఎస్.ఐ. సుందరం.

శ్రీనాథ్ యేదో చెప్పబోతుండగా సుందరం టేబులు మీది ఫోన్ "గణగణ" మంటూ మోగింది. రిసీవర్ ఎత్తి అవతల్నుంచి వింటున్న మాటలతో సుందరం మొహంలో రంగులు మారడం గమనించాడు శ్రీనాథ్.

"ఆల్ రైట్, నేనూ డిటెక్టివ్ శ్రీనాథ్ కలసి ఇప్పుడే వచ్చేస్తున్నాం. అంతవరకూ ఆ పెట్టె అలాగే వుండనివ్వండి" అంటూ రిసీవర్ పెట్టేశాడు సుందరం.

ప్రశ్నార్థకంగా చూసాడు శ్రీనాథ్.

"పార్వతీశంగారికి పెద్దపెట్టె ఒకటి పార్శిలుగా వచ్చిందట. లాయర్ గారుకదా...తన కొడుకుతో బాటు తనకి యేదో కీడు చేయాలని యే బాంబులో అందులో పెట్టించి వుండవచ్చని అనుమానిస్తున్నారు."

"ఫ్రం ఎడ్రస్ చూడలేదా?"

"చూసారుట. అందుకే అనుమానం మరింతగా బలపడిందిట. ఆ ఎడ్రస్ గలవాళ్లెవరూ తనకు తెలిసినవాళ్లలో లేరట. అందుకే యెందుకైనా మంచిదని నాకు ఫోను చేసాడుట. పదండి ఇద్దరం వెళదాం."

కుర్చీలోంచి లేచాడు శ్రీనాథ్.

3

పోలీస్ జీప్ పార్వతీశం ఇంటిముందు ఆగింది. శ్రీనాథ్, సుందరం దిగి వరండాలోకి నడిచారు. మూడడుగుల ఎత్తు, రెండున్నర అడుగుల వెడల్పుతో తయారైన చెక్కపెట్టె అక్కడుంది. పార్వతీశం కొంతమంది పనివాళ్ళు అక్కడ నిల్చొని వున్నారు.

టైంబాంబులాంటిదేమైనా వుందేమోనని పరిశీలించాడు సుందరం. పెట్టెలో నుండి యెటువంటి శబ్దం వినబడ లేదు...

పెట్టె ఓపెన్ చేయడానికి ఆర్డరిచ్చాడు సుందరం. కొంతసేపు కష్టపడ్డాక మూత తెరిచారు పనివారు.

లోపలకి తొంగిచూసిన సుందరం అదిరిపడ్డాడు!

శ్రీనాథ్ ఒళ్ళు జలదరించింది!

పార్వతీశం కొయ్యబారినట్లు నిలబడిపోయాడు!

పార్వతీశం భార్యకు యేం అర్థంకాక గదిగుమ్మందగ్గర నిల్చొని ఆందోళనగా చూసింది.

"ఈ దారుణానికి పాల్పడిన వారెవరో రాక్షసులు గాని, మానవుల్లా కనిపించడంలేదు."

"ఈ హత్య జరిగిన తీరు పరిశీలిస్తుంటే హంతకులకి అతనిపై యెంతో పగ, ద్వేషం ఉన్నట్లు అనిపిస్తోంది" అన్నాడు శ్రీనాథ్.

ఆ చెక్కపెట్టెలో ఓ మానవ శరీరాన్ని యే భాగానికి ఆ భాగం కట్ చేసిపెట్టి పార్సిలుగా పంపించారు. సుందరం పోలీస్ సిబ్బందికి ఫోన్ చేసాడు. పదినిముషాల్లో ఫోటోగ్రాఫర్, వేలిముద్రల నిపుణుడితో సహా అందరూ వచ్చేసారు.

పెట్టెలో శరీర భాగాలన్నీ తీయించాడు. అందులో నుండి తీస్తున్న షర్టు, పేంటు, వాచీ చూస్తూనే 'కెవ్వున' కేక వేసాడు పార్వతీశం.

శ్రీనాథ్ అసలు విషయం గ్రహించగలిగాడు. పార్వతీశాన్ని లోనికి తీసుకుపోయాడు. పార్వతీశం పిచ్చిపట్టినట్లుగా జుట్టు పీక్కున్నాడు. అతని భార్యకు కూడా అసలు విషయం బోధపడిందో లేక భర్త పరిస్థితి చూసో శోకాలు ప్రారంభించింది.

అప్పటికే వీధిలో జగం ఆ ఇంటిదగ్గరకు చేరిపోయారు. పోలీసులు వారిని కంట్రోలుచేస్తూ, తమ రొటీన్ వర్క్ ప్రారంభించారు.

"సుందరం, ఇది రమణ్ శవం అయివుంటుంది అనడంలో ఎటువంటి సందేహంలేదు. ఇందులోవున్న షర్టు, పాంటు, వాచీ అతనిదే అయివుండవచ్చు. అందుకే పార్వతీశం అంతలా చలించిపోయాడు. పూర్తి డాక్టర్ పరిశీలన జరిగితే నిర్ధారణ అయిపోవచ్చు."

"ఇతణ్ణి ఇంత భయంకరంగా హత్యచేయడానికి కారణం ఏమిటి? సాధారణంగా హంతకులు ఇటువంటి పార్సిలుతో యేదో ఒక ఉత్తరం రాసి పెడుతుంటారు. కాని వీళ్లెవరో మనకు ఎటువంటి ఆచూకి తెలియకూడదని కాబోలు అలాంటిదేమీ చెయ్యలేదు."

"ఈ పార్సిలులో పేర్కొన్న ఫ్రం అడ్రస్ బోగస్ అయివుండవచ్చు. అందువల్ల దానివల్ల మనకేం ప్రయోజనం ఉండకపోవచ్చు. నీ రొటీన్ వర్క్ పూర్తయాక, డాక్టర్ రిపోర్టురాగానే నాకు తెలియచెయ్యి. ఈలోగా మా హరితో కలసి కేసు దర్యాప్తు ఎలావుందో తెలుసుకుంటాను..." అంటూ లోనికి నడిచాడు శ్రీనాథ్.

"పార్వతీశంగారూ జరిగిందానికి నేనెంతో విచారిస్తున్నాను. ఇలా జరుగుతుందనుకోలేదు. మీ అబ్బాయిని ప్రాణాలతో అప్పగించలేకపోయినా, ఈ హత్యకు కారకులని కఠినంగా వాబంధించక మానను. మీరు నిబ్బరంగా

వుండకపోతే మీ మిసెస్ బాగా అప్ సెట్ అవుతారు,"
అని ఓదార్చి బయటికి నడిచాడు శ్రీనాథ్.

4

సముద్రం మీదనుండి వస్తున్న చల్లని గాలి శరీరాన్ని గిలిగింతలు పెడుతోంది మురళికి. అతనికి కొద్ది దూరంలో ఓ అందమైన అమ్మాయి సముద్ర కెరటాలతో పాదాలు తడుపుకుంటూ చిన్నపిల్లలా ఆడుకుంటోంది.

పచ్చని ఆమె పాదాలు, ఎత్తుగావున్న ఆమె పిరుదులు చూస్తుంటే అతనికి మతిపోతోంది.

ఒకసారి చుట్టూ పరిశీలించాడు. చాలా దూరంవరకూ ఎవరూ కనిపించలేదు. ఆమె ఒంటరిగానే వచ్చిందా? లేక ఎవరితోనైనా కలిసొస్తే రెండో వ్యక్తి యేదైనా పనిమీద వెళ్ళాడా?

'కెవ్వు' మనకేకతో తుళ్ళిపడి ఈలోకంలోకివచ్చాడు మురళి.

పెద్ద కెరటం ఒకటి అకస్మాత్తుగా రావడంతో, ఆ వేగానికి తట్టుకోలేక సముద్రంలోకి పడిపోయింది ఆమె.

మెరుపులా వెళ్ళి ఆమెను పొదివి పట్టుకుని భుజంమీద వేసుకుని ఒడ్డుకు తెచ్చి ఇసకమీద పడేసాడు.

తడిసిన ఆమె పైట పక్కకి తొలగిపోవడంవల్ల బలమైన ఆమె యవ్వన సంపద ఎగిరెగిరి పడుతోంది. చీర మోకాలు దాటిపోడంతో పిక్కలు పచ్చగా, అందంగా మెరుస్తున్నాయి.

ఇంతలో ఆమె కళ్ళు తెరిచి చూసింది. గబగబాలేచి చీర సర్దుకుని ప్రశ్నార్థకంగా మురళివైపు చూసింది.

జరిగింది చెప్పాడు మురళి.

"చాలా థాంక్స్! సమయానికి మీరే రాకపోతే ఈ సునీత సముద్ర గర్భంలో కలిసిపోయి ఉండేది. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో?"

"మీలాంటి అందమైన శరీరం ఈ సముద్రానికి ఆహుతి కాకుండా కాపాడగలిగినందుకు నేనెంతో గర్విస్తున్నాను."

"నేను అంత అందంగా వున్నానా?" నవ్వుతూ అడిగిందామె.

"మీకు తెలివొచ్చేసిందిగాని, మరొక్క నిముషం అలాగేవుంటే నిగ్రహం కోల్పోతున్న నేను యేం చేసేవాణ్ణో?"

"ఏం చేస్తారబ్బా?' సున్నాలా మూతిచుట్టి కొంటెగా అడిగింది ఆమె.

"ఏం చేస్తానా?..." బలంగా ఆమెను హృదయానికి హత్తుకుని బలంగా ఆమె పెదవులతో తన పెదవులు కలిపాడు.

"ఏయ్! కొంటె పిల్లాడా! ఒంటరిగావున్న ఆడపిల్లను ఇలా చేయొచ్చునా?..." బలమైన అతని కాగలి విడిపించుకుంటూ అడిగింది.

"మరి ఒంటరిగావున్న కుర్రాణ్ని నీ అందంతో రెచ్చగొట్టొచ్చా?"

"అబ్బా! నీలో రసికత్వమే కాదు, మాటల చాతుర్యం కూడా ఉందే. రండి మా ఇంటికి వెళదాం."

"ఓకే! దేవిగారి ఆజ్ఞ."

ఇద్దరూ టాక్సీ ఎక్కారు నవ్వుకుంటూ.

టాక్సీ ఓ ఇంటి ముందు ఆగింది.

టాక్సీ ఫేర్ మురళీ చెల్లించాడు. ఆమె లోనికి దారి తీసింది. మేడ ఎక్కి విశాలమైన గది దాటి ఇంకో గది

లోకి నడిచింది. మురళీ మౌనంగా ఆమెను అనుసరిస్తున్నాడు.

ఆమె గోడకున్న బటన్ ఒకటి నొక్కింది. ఆ గది నేలలో కొంత భాగం తెరుచుకుని మార్గం ఏర్పడింది. అక్కడనుండి క్రింది భాగానికి మెట్లున్నాయి.

"కమాన్ మిస్టర్ మురళీ. నా గదికి వెళదాం."

"ఇదేమిటి ఈ పద్ధతిలో ఉంది మీ ఇల్లు. మీ వాళ్ళెవరూ ఇంట్లో లేరా?" ఆమెతోపాటు మెట్లు దిగుతూ అడిగాడు మురళి.

"మా ఫాదర్ ప్రతీ పనిలోనూ యేదో వింత, ప్రత్యేకత ఉండాలని భావిస్తారు. అందుకే ఈ విధంగా ఇల్లు కట్టించారు. ఇంట్లో వాళ్ళంతా పిక్చర్‌కు వెళ్ళినట్టుంది. మనకే మంచిదిగా" అంటూ ఓ గదిలోకి తీసుకెళ్ళి డబుల్ కాట్ పై కూర్చోపెట్టింది.

"డియర్! ఐదు నిముషాల్లో డ్రెస్ ఛేంజ్ చేసుకుని వచ్చేస్తా" అంటూ వెళ్ళిపోయింది.

ఐదు...పది...పదిహేను...ఇరవై నిముషాలు గడిచినా ఆమె రాలేదు. మురళికి విసుగ్గావుంది అప్పటికే. అరడజను సిగరెట్లు తగలేసాడు. అక్కడున్న పుస్తకాలు తిరగేసాడు. అసహనంగా అటూ-ఇటూ పచార్లుచేసాడు. ఇక భరించలేక మెట్లు ఎక్కబోతుండగా.

"హలో మిస్టర్ మురళీ! కామకేళీ విలాసాల్లో గడపవలసిన ఇరవై నిముషాలు వృధాగా గడచిపోయినందుకు చింతిస్తున్నావా? మరో ఐదు నిముషాల్లో అన్నీ చవిచూద్దువుగాని..." అందొక స్త్రీ కంఠం.

వెనక్కి తిరిగిన మురళి ఆ వ్యక్తిని చూస్తూ అలాగే వుండిపోయి "నువ్వు...నువ్వు..." అన్నాడు.

"అవును నేనే. ఆగస్టు 14వ తేదీ రాత్రి గుర్తుందా?"

ఆ మాట అనగానే ఒక్కసారిగా అతనిలో భయం ఆవహించింది. శరీరం స్వేతబిందువులతో నిండిపోయింది.

“మస్తాన్...” అని కేక వేసింది బెల్ బాటమ్ డ్రస్‌లో వున్న ఆ యువతి.

మస్తాన్ నల్లని కండలు తిరిగిన ఆకారం చూడగానే మురళి గుండె గుభేలుమంది. మస్తాన్ చేతిలో పదునైన కత్తి తళుక్కుమని మెరిసింది. మురళిని ఒక కుర్చీకి బంధించాడు. కుడిచేయి మాత్రం లూజ్‌గా వుంచాడు.

“ఊ! కానియ్!” ఆజ్ఞాపించింది ఆమె.

అంతే! మురళి కుడిచేయి శరీరంనుండి వేరై కింద పడింది. రక్తం జివ్వున యెగిరిపడింది.

‘కెవ్వు’మని కేకేసి బాధతో గిలగిలా కొట్టుకున్నాడు మురళి.

వికటాట్టహాసం చేసింది ఆ యువతి. కారుతున్న రక్తంతీసి అతని మొహానికి పులిమింది.

“ఇలా ఒక్కొక్క అంగాన్ని వేరుచేస్తూ చిత్రవధ చేసి ఆ భాగాలన్నింటిని పార్సిలుచేసి వాడి బాబుకు పంపు...” ఆజ్ఞాపించి వెళ్ళిపోయింది ఆమె.

5

“సార్! మామూలుగా మన బొమ్మలు వచ్చే పార్సిల్సుతోపాటు యేదో కొత్త పార్సిలుపెట్టె మన పెరట్లో ఉంది సార్,” అన్నాడు మేనేజర్.

“ఏదో కొత్త కంపెనీనుంచి వచ్చి ఉంటుంది. నిన్నా, మొన్నా నువ్వు శెలవులో వున్నావుకదా, ఆ విషయం నీకు తెలిసివుండకపోవచ్చు. ఇంకా అసిస్టెంటు మేనేజరు రాలేదా?...” అడిగాడు ప్రముఖ బొమ్మల వ్యాపారి పట్టాభిరామయ్య.

"లేదుసార్! సడన్‌గా ఫీవర్ తగలడంతో శెలవు పెట్టాడు."

"బాగుందయ్యా మీ వరస. అతనొస్తే నువ్వు రావు, నువ్వొస్తే అతను రాడు..." చిన్నగా మందలించాడు పట్టాభిరామయ్య.

"పార్సిల్సు విప్పేస్తాం సార్!"

"అదీ నాకు చెప్పాలా, నీ రొటీన్ వర్కు కానీయ్" అంటూ ఆ రోజు పేపరు చదవడంలో నిమగ్నమైనాడు పట్టాభిరామయ్య.

"అలాగే సార్!" అంటూ చెక్కపెట్టెల మూతలు ఊడదీయించి బొమ్మలు పైకి తీయిస్తున్నాడు మేనేజరు. నాలుగు పెట్టెలు పూర్తయ్యాయి. కొత్తగా కనిపిస్తున్న పెట్టె మూత తెరవమని ఆర్డరిచ్చాడు.

ఆ పెట్టె మూత ఓపెన్ చేసారు. అందులో నాలుగు మూటలున్నాయి. అందులో ఒక మూట స్వయంగా విప్పాడు మేనేజరు.

"అమ్మోయ్!" అంటూ ఆ మూటను అలాగే వదిలేసి గట్టిగా అరిచాడు మేనేజరు.

ఆ మూటలోనుండి మనిషి తల ఒకటి ఫుట్‌బాలులా జారి కిందపడింది.

"ఏమిటయ్యా ఆ గావుకేకలు?" అంటూ అక్కడికొచ్చిన పట్టాభిరామయ్యకి అక్కడి దృశ్యాన్ని చూసేసరికి కళ్ళు తిరిగిపోయాయి.

అప్పటికే అక్కడక్కడా పనిచేస్తున్న పనివాళ్ళంతా అక్కడ గుమిగూడారు. అందరి మొహాల్లోను, భయం, ఆశ్చర్యం చోటుచేసుకున్నాయి.

అంతలో వాళ్ళలో ఒకడు తేరుకుని పోలీసుస్టేషన్‌కు ఫోన్ చేశాడు.

మరో పది నిముషాల్లో పోలీస్ జీపునుండి సుందరం, శ్రీనాథ్ దిగారు.

ఒక యువకుడు వాళ్ళకి యెదురెళ్ళి "మీకు ఫోన్ చేసిన వ్యక్తిని నేనే. ఇక్కడ వర్కర్‌గా పని చేస్తున్నాను" అని పరిచయం చేసుకుని జరిగిందంతా చెప్పాడు.

"పట్టాభిరామయ్యగారు యెక్కడున్నారు?" ఆత్రంగా ప్రశ్నించాడు సుందరం.

"ఇక్కడి సంఘటన చూడగానే ఆయన కళ్ళు తిరిగి పడిపోయారు. అర్జెంటుగా ఆయన ఫేమిలీ డాక్టర్ని పిలిపించాము. ప్రస్తుతం ఆయన పర్సనల్ రూమ్‌లో వున్నారు" అన్నాడు ఆ యువకుడు.

వెంటనే ఇద్దరూ ఆ రూమ్‌లోకి వెళ్ళారు. పట్టాభిరామయ్య సోఫామీద పడుకుని ఉన్నాడు. వీళ్ళిద్దరినీ చూసి విష్ చేసాడు డాక్టర్.

"ఏం జరిగింది డాక్టర్...?" శ్రీనాథ్ ప్రశ్నించాడు.

"ఊహించలేనిది, భయంకరమైనది చూడడంతో స్పృహతప్పిపోయారు. మరో ఐదు నిమిషాలలో తెలివి వస్తుంది..." అన్నాడు డాక్టరు.

"ఈలోగా మనం ఆ పార్శిలు సంగతి చూద్దాం" అని బయటకు దారితీసాడు శ్రీనాథ్. సుందరం అతడ్ని అనుసరించాడు.

మొత్తం నాలుగు మూటల్లోనూ ఒక మనిషి శరీరంలోని వివిధ భాగాలు కోసి పార్శిలు చేయబడినాయి. వాటిని చూడగానే కడుపులో దేవినట్లయింది ఇద్దరికీ. మేనేజరును పిలిపించి ఒక గదిలో తీసుకెళ్ళాడు

శ్రీనాథ్. అతడుకూడా ఆ షాక్‌లోంచి తేరుకోలేదేమో చిన్నగా వణుకుతున్నాడు.

“మీకు యీ పార్సెలు యెలా వచ్చిందో చెప్పగలరా?” ప్రశ్నించాడు శ్రీనాథ్.

“సాధారణంగా పార్సెలుఆఫీసుకెళ్ళి మా కొచ్చే పెట్టెలను విడిపించుకుని తెచ్చి పెరట్లో వున్న మా స్టోరు రూమ్‌లో భద్రపరుస్తాము. వాటి తాళాలు పట్టాభి రామయ్యగారిదగ్గర వుంటాయి. ఉదయం ఆయన రాగానే తాళాలు మాకిస్తారు. ఆయన ఆర్డరు ఇవ్వగానే వాటిని ఓపెన్ చేసి మెటీరియలుని ఆయనకు చూపుతాము.

సాధారణంగా ముందు రోజున వచ్చే పార్సెల్సు మర్నాడు ఓపెన్ చేస్తాము. సాయంకాలం షాప్ క్లోజ్ చేసాక స్టోర్సు తాళాలు తీసుకుని పట్టాభిరామయ్యాగారు వెళ్ళిపోతారు.”

“అయితే యీ పార్సెలు నిన్న మీకు మామూలుగా వచ్చేవాటితోనే వచ్చిందా?”

“రొటీన్‌గా జరిగే వర్కే కదా అని నేను పరిశీలించలేదు. అయినప్పటికీ పట్టాభిరామయ్యగారికి యీ కొత్త పెట్టె గురించి చెప్పాను. ఉండండి దీనికొక రిజిస్టరు ఉంది. దానిలో ఏ రోజు యెన్ని పార్సెల్సు వస్తాయో, ఎవరిదగ్గర్నుంచీ వస్తాయో రాసుంటుంది. ఆ రిజిస్టరులో నేను గాని అసిస్టెంటు మేనేజరు గాని సంతకం చేసాక పట్టాభిరామయ్యగారుకూడా సంతకం చేసేసి, సాయంకాలం ఎకౌంట్ పూర్తవగానే తాళాలు తీసుకుని ఆయన వెళ్ళిపోతారు.

రెండు రోజులై శెలవులో ఉన్నందున యేం జరిగిందో నాకు తెలియదు. రొటీన్ వర్కే కదా అని పార్సెల్సు

ఓపెన్ చేయించాను. ఉండండి ఆ రిజిస్టర్ తెచ్చి చూపిస్తాను,'' అని వెళ్ళి రెండు నిముషాల్లో ఓ రిజిస్టర్ తెచ్చి చూపించాడు.

''అన్నీ సరిపోయాయా?'' సిగిరెట్ పొగ వదులుతూ అడిగాడు శ్రీనాథ్.

''లేదు. ఒక పార్సిలు ఎక్కువగా ఉంది. ఆ కొత్త పార్సిలు వివరాలేవీ ఇందులో లేవు.''

''పొరపాటుగా రాయడంలోనో, లెక్క వేయడంలోనో మరచిపోయి వుండవచ్చు కదా?''

''అంత పెద్ద పెట్టె కళ్ళముందు కనిపిస్తుంటే అటువంటి పొరపాటు జరగడానికి అవకాశం లేదు.''

''మరి ఆ పార్సిలు ఇందులోకి ఎలా వచ్చింది? అసిస్టెంట్ మేనేజర్ ఈ పెట్టెకు సంబంధం ఉన్న వాళ్ళతో లాలూచీపడి ఈ పార్సిలు లెక్కలోకి రాకుండా చేసి ఉంటాడా?''

మేనేజర్ కొంతసేపటివరకు మాట్లాడలేదు.

''నాకు తెలిసినంతవరకూ అటువంటి లాలూచీపనులు, కక్కుర్తి పనులకు అతను దిగడు. అందుకే అతను ఎక్కువగా శెలవులు పెడుతున్నా అతని నిజాయితీకీ, పనితనంకు ఆకర్షితులై పట్టాభిరామయ్యగారు ఉద్యోగం లోంచి తీయకుండా వుంచుతున్నారు.''

''అతను పనిలోకి సరిగ్గా రాలేకపోడానికి కారణం?''

''అతను యువకుడే అయినా యేదో వ్యాధితో బాధపడుతున్నాడు. ఎవరం అడిగినా యేమీ చెప్పకుండా నవ్వేస్తాడు. ఎంత అవసరం వచ్చినా ఇతరులను అడక్కుండా తనకున్న దాంట్లోనే సర్దుకుపోతాడు. అతనికి యెవ్వరూ లేరని యెప్పుడో మాటల సందర్భంలో తెలిసింది.''

"అయితే ఆ పార్సిలు ఆ స్టోరురూమ్‌లోకి ఎలా వచ్చిందో ఊహించగలరా?"

"ఊహించడం కష్టంగానే వుంది."

శ్రీనాథ్ తీవ్రంగా యేదో ఆలోచిస్తూ స్టోర్ రూమ్ వైపు వెళ్ళాడు.

ఆఫీసుకు వెనకాల కొంత ఖాళీజాగా ఉంది. అందులో ఒకవైపు స్టోరురూము ఉంది. పెరటిచుట్టూ తొమ్మిదడుగుల ఎత్తున ప్రహరీగోడ వుంది. స్టూలొకటి తెప్పించి ప్రహరీగోడ అవతలిభాగం పరిశీలించాడు. వెనకాతల యిరుకైన సందు మాత్రం వుంది.

స్టూలు దిగి స్టోర్సురూముకొచ్చి దాని తలుపుకున్న తాళంకప్పను పరిశీలించాడు. అది శుభ్రంగా, చెక్కుచెదరకుండా వుంది. పోనీ ఎవరైనా తాళం బద్దలుకొట్టి ఆ పార్సెల్ అందులో పెట్టి ఉంటారనుకుందాం అంటే తాళంకప్ప శుభ్రంగానే ఉంది.

అదీగాక అంత పెద్ద పెట్టె లోనికి తెచ్చిపెట్టాలంటే నైట్ వాచ్‌మన్‌కు తెలియకుండా వుండదు. మరి యీ పార్సిలు ఎలా వచ్చింది? దెయ్యాలు-భూతాలు వచ్చి ఇందులో వుంచాయా?

ప్రహరీగోడకు వెనుకనున్న యిరుకువీధిని పరిశీలించాడు. అక్కడున్న చిన్న కాలవలో పచ్చగా మెరుస్తున్న వస్తువొకటి కనిపించింది.

జాగ్రత్తగా దాన్ని బయటకు తీసాడు. అచ్చం అది స్టోరు రూమ్‌కు వున్న తాళంకప్పలాగే ఉంది.

హంతకులు చాలా తెలివిగానే ప్రవర్తించారు. స్టోరుకున్న తాళం బద్దలుకొట్టి, ఆ రూమ్‌లోకి ఈ పార్సిలు ప్రహరీగోడమీంచి దాటించి లోనికి చేర్చారు. ఆ తాళం

కప్ప ఇలా కాలవలో పడేసారు. ఇటువంటిదే తాళంకప్ప మళ్ళీ ఆ స్టోరురూమ్ కు వేసేసారు.

దీన్నిబట్టి ఇక్కడి విషయాలు బాగా తెలుసుకుని ప్రీప్లాన్డ్ గా ఈ వ్యవహారం నడిపించారు. అయితే యీ పార్సిలు లోనికి చేరుస్తుంటే నైట్ వాచ్ మన్ యేం చేస్తున్నాడు?

వెంటనే సుందరం దగ్గరకు వెళ్ళి ఆ తాళంకప్ప అందించి, తను ఊహిస్తున్నదంతా చెప్పాడు. నైట్ వాచ్ మన్ ను పిలిపించి ఒక రూమ్ లోకి తీసుకెళ్ళాడు.

వాడు భయంగా శ్రీనాథ్ వైపు చూసాడు.

వాడి కళ్ళలోకి సూటిగా చూస్తూ "ఆ పార్సిలు స్టోరు లోమ్ లోకి యెలా వచ్చింది...?" అని ప్రశ్నించాడు శ్రీనాథ్.

"పార్సిలా...ఏమో...నాకేం...నాకేం... తెలుసు? అవన్నీ మేనేజరుగారిని, అసిస్టెంటు మేనేజరుగార్ని అడగండి," అన్నాడు తడబడుతూ.

"అలాగా. సరే నువ్వు లాకప్ లో పోలీసుల చేతుల్లో తన్నులు తింటేగాని అసలు విషయం చెప్పవు?"

పోలీస్ స్టేషన్ అనేసరికి గడగడ వణికిపోయాడు వాడు. శ్రీనాథ్ కాళ్ళమీద పడ్డాడు.

"ఇటువంటి వెధవ్వేషాలు వేసినంత మాత్రాన నీవు చేసిన నేరం తప్పిపోదు. జరిగింది దాచకుండా చెబితే నీవు నిర్దోషివనే నమ్మకం కలిగితే తప్పక రక్షిస్తాను."

"నిజంగా యీ పార్సిలుతో గాని, దానికి సంబంధించినవారితో గాని ఎటువంటి సంబంధం లేదు. కాని నిన్న రాత్రి జరిగిన సంఘటన తలచుకుంటే వాళ్ళే ఈ పని చేసివుండవచ్చుని అనిపిస్తోంది?"

"ఏం సంఘటన...?" ఆత్రుతగా ప్రశ్నించాడు శ్రీనాథ్.

"నిన్న రాత్రి సుమారు రెండు గంటలు దాటిపోయి వుండవచ్చు. జేబులో బీడీలు అయిపోయాయి. నోరు లాగేస్తోంది. వెళ్ళి తెచ్చుకుందామంటే ఆ టైమ్‌లో షాపు లేమీ వుండవు. ఎక్కడో సినిమా థియేటర్ దగ్గరున్న దుకాణానికి వెళ్ళాలి.

ఇంతలో అటుగా ఓ పస్తాదులాంటి వ్యక్తి వచ్చాడు. "అగ్గిపెట్టుందా?" అనడిగాడు. ఉందని ఇచ్చాను. అత డొక సిగరెట్టు వెలిగించి, నాకొకటి ఇచ్చాడు. ఎడారిలో ఒయాసిస్ దొరికినట్లుంది నాకు ఆ సిగిరెట్టు చూస్తుంటే. అందుకే మొహమాటం పడకుండా నేనుకూడా సిగిరెట్టు వెలిగించాను. అతను అగ్గిపెట్టె యిచ్చేసి వెళ్ళిపోయాడు.
నేను గేటుదగ్గర స్టూలుమీద కూర్చుని సిగరెట్ కాలుస్తున్నాను. సిగిరెట్ సగం కాగానే నాలో ఏదో మత్తు ఆవహించింది. ముందు అదేదో కాస్ట్లీ సిగిరెట్ అయినందున అలవాటులేక అలా గైందనుకున్నాను. కాని నాకు తెలియకుండానే తెలివితప్పిపోయాను.

మరో రెండుగంటలయాక నాకు తెలివొచ్చింది. నేను ఆత్రుతగా అన్నీ పరిశీలించాను. ఆఫీసులో యెటువంటి దొంగతనంగాని, అనుమానించదగిన సంఘటనగాని జరగకపోవడంతో నా మనస్సు తేలికపడింది. బహుశా, అదేదో కొత్త సిగిరెట్ అయివుంటుందని, నాకే యేదో ఒంట్లో బాగులేక తల తిరిగి పడిపోయి వుంటానని అను కున్నాను.

కాని ఇప్పుడు యిదంతా ఆలోచిస్తే రాత్రి వాడికీ దీనికీ యేదైనా సంబంధం ఉండవచ్చునని అనిపిస్తోంది.

అయితే ఉద్యోగం ఊడుతుందని ఎస్.ఐ. గారు అడిగినా ఈ విషయం చెప్పలేదు. మీరే నన్ను రక్షించాలి. నిజంగా నాకేం తెలియదు," అని చెప్పాడు వాడు.

"నువ్వు సిగిరెట్ పూర్తిగా కాల్చేసావా?" ప్రశ్నించాడు శ్రీనాథ్.

"లేదు, సగమే కాల్చాను. బహుశా మిగిలినముక్క ఆ గేటుదగ్గరే వుండవచ్చు."

శ్రీనాథ్ వాడితో గేటుదగ్గరకు వెళ్ళి పరిశీలించాడు. ఒకవార పడివున్న సిగిరెట్ పీక చూపించాడు వాచ్‌మన్. దాన్ని జాగ్రత్తగా కేబురుమాలుతో తీసి, సుందరంవద్దకు వెళ్ళి జరిగిందంతా చెప్పాడు.

సుందరం దాన్ని జాగ్రత్తగా దాచాడు.

"ఈ హత్య జరిగిన తీరు పరిశీలిస్తుంటే, రమణ్ హత్య జరిగిన తీరులోనే జరిగినట్టు అనిపిస్తోంది. రెండింటికీ యేదైనా సంబంధం వుందా? ఇంత దారుణంగా హత్య చేసారంటే పట్టాభిరామయ్యకు చెందిన శత్రువులుగాని, హతుని శత్రువులుగాని చాలా పగతో చేసి వుండవచ్చు, ఇంతకీ హత్య చేయబడిని వ్యక్తి పట్టాభిరామయ్యగారి కొడుకేనా?" అడిగాడు శ్రీనాథ్.

"అవును" జవాబిచ్చాడు సుందరం.

"అందుకే ఆయన అంతలా అప్‌సెట్ అయ్యారు. పద, వెళ్ళి ఆయనతో మాట్లాడుదాం..." లోపలకి వెళ్ళాడు శ్రీనాథ్.

పిల్లని చూడగానే భోరుమని ఏడ్చేశాడు పట్టాభిరామయ్య.

"నేనేం చేసానని భగవంతుడు నాకీ శిక్ష వేసాడు? అప్పుడే నా మురళీకి నూరేళ్ళు నిండిపోయాయా? ఇంత

దారుణంగా చంపడానికి ఆ రాక్షసులకు చేతులెలా వచ్చాయో?" అంటూ సోఫాకేసి తల బాదుకున్నాడు అతను.

వెంటనే అతన్ని వారించి ఓదార్చారు.

"జరిగిందానికి మేమూ ఎంతో విచారిస్తున్నాం. మీ అబ్బాయి ప్రాణాలు తెచ్చి యివ్వలేకపోయినా యీ రాక్షసత్వానికి పాల్పడినవారిని బంధించి తీర్తాము. దయచేసి గుండెదిటవు చేసుకుని, అడిగే ప్రశ్నలకు సమాధానం యిచ్చి మా పరిశోధనకు సహకరించండి. మీ మురళిని ఆఖరిసారిగా మీరు ఎప్పుడు చూసారు?" ప్రశ్నించాడు శ్రీనాథ్.

"నిన్న ఉదయం. ఒక్కడే అయినందువల్ల చాలా గారాబంగా పెంచాను. ఒక్కొక్కసారి రాత్రిళ్ళు వాడి ఫ్రెండ్స్ రూమ్‌లో వుండి మర్నాడు ఇంటికి వచ్చేవాడు. నిన్న రాత్రి ఇంటికి రాకపోతే మామూలుగా ఉదయం వచ్చేస్తాడనుకున్నాను," అన్నాడు గద్గద స్వరంతో ఆయన.

"మీరు చేసే బిజినెస్ యేమిటి? మీకుగాని, మురళికి గాని అనుమానించదగినంత శత్రువు లెవరైనా వున్నారా?"

"బొమ్మలు, అందమైన నగిషీ సామగ్రి తయారుచేసి అమ్మడం, ఫాన్సీ వస్తువులు అమ్మడం చేస్తుంటాను. వివిధ ప్రాంతాలనుండి అందమైన బొమ్మలు తెప్పించడం, స్థానికంగా బొమ్మలు తయారు చేయడంలో నైపుణ్యం ఉన్న వారి బొమ్మలు సేకరించి అమ్ముతుంటాను.

వాటి మెటీరియల్సు, బొమ్మలు మాకు రోజూ పార్సిల్సుగా వస్తుంటాయి.

నాకు తెలిసినంతవరకూ వ్యక్తిగతంగాగాని, వ్యాపార రీత్యాగాని ఎవరికీ ఎటువంటి అన్యాయం చెయ్యలేదు. సాధారణంగా నేను ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోను. అందువల్ల నామీద ఇంత దారుణంగా పగతీర్చుకునే శత్రువులుండరు. పోతే మురళికికూడా శత్రువులున్నట్లు నేనెప్పుడూ వినలేదు.''

6

''హెల్ప్! హెల్ప్!''

సడన్‌గా మోటార్ బైక్ ఆపి, చుట్టూ చూసాడు రామరాజు. మళ్ళీ అవే కేకలు వినిపించాయి. మోటార్ బైక్ ఆపి లాక్ చేసి ఆ శబ్దం వచ్చిన వైపు నడిచాడు.

అక్కడ గుబురుగా ఉన్న చెట్లచాటున ఒక యువతిపై ఇద్దరు యువకులు అఘాయిత్యం చేయబోతున్నారు.

ఆ యువతి వేసుకున్న షర్టు చీలికలై పోయింది. తన గుండెలను చేతులతో కప్పుకుంటూ పెనుగులాడుతోంది. దాంతో వారిద్దరూ మరింత పశువుల్లా తయారయ్యారు.

వారిలో ఒకడు ఆమెను క్రిందికి తోసి లేవకుండా గట్టిగా అదిమి పట్టుకున్నాడు. రెండవవాడు ఆమె పాంట్ గుండీలు విప్పి ఆమె మీదకు ఒంగాడు.

'ఫట్'మని ఒక్క కిక్ ఇచ్చాడు రామరాజు ఆ వ్యక్తికి.

ఫుట్‌బాలులా ఎగిరి దూరంగా పడ్డాడు వాడు.

ఆ యువతిని పట్టుకున్నవాడు ఆమెను వదిలేసి రామరాజుపై విరుచుకు పడ్డాడు.

'ధన్', 'ధన్'మని పిడుగుల్లాంటి గుద్దులతో వాడి కళ్ళు పచ్చబడి చెట్టుకేసి గుద్దుకున్నాడు.

ఇంతలో మొదటివాడు వచ్చి మీదపడ్డాడు. ఒడుపుగా వాడి చెయ్యి పుచ్చుకుని పొట్లకాయ తిప్పినట్లు తిప్పాడు కామరాజు.

'ఫళక్'మంటూ విరిగిందా చెయ్యి. 'బాబోయ్' అని అరుస్తూ విరిగిన చెయ్యి మోసుకుంటూ పారిపోయాడు.

చెట్టుకు గుద్దుకుని పచ్చడైన మొహంతో వాణ్ని అనుసరించాడు రెండోవాడు. మరో నిముషంలో స్కూటరు కదిలిన శబ్దం విని నిట్టూర్చాడు కామరాజు.

ఆ యువతి చెట్లవారగా నిల్చుని జరిగింది చూస్తూ ఉండిపోయింది.

"నిజంగా దేముడనేవాడు ఎలా వుంటాడో చూడలేకపోయినా ఈ రోజు మీ రూపంలో చూస్తున్నాను. సమయానికి మీరు రాకపోతే నామానం, ప్రాణం రెండూ దోచుకుని ఉండేవారు. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియడంలేదు" అంటూ చేతులు జోడించిందా యువతి.

"మీరు నన్ను అనవసరంగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు. తోటి మానవుడిగా నేను చేయగలిగింది నేను చేసాను. ఇది తీసుకోండి" అని తన కోటు ఆమె పైకి విసిరాడు.

ఆమె ఆ కోటు ధరించి చెట్ల చాటునుంచి ఇవతలకు వచ్చింది. ఆమె సౌందర్యానికి అతని కళ్ళు చెదిరిపోయాయి. అయినా శమాయించుకున్నాడు.

"ఊరికి ఇంతదూరంలోవున్న ఇక్కడికి ఒంటరిగా మీరెందుకువచ్చారు? వీళ్ళిద్దరూ మీకెలా తారసపడ్డారు?" ముందుకి దారితీస్తూ ప్రశ్నించాడు కామరాజు.

"నాకు చిత్రలేఖనంలో ప్రవేశం, అభిరుచి బాగా వున్నాయి. ముఖ్యంగా ప్రకృతి పరమైన చిత్రాలు

గీయడం అంటే నాకెంతో ఇష్టం. ఈ ప్రాంతంలో సూర్యాస్తమయం అవుతుంటే చక్కగా వుంటుందనీ, వచ్చే నెలలో జరగబోతున్న చిత్రలేఖన పోటీకి దాన్ని గీసి పంపమని సలహా ఇచ్చారు. ఫ్రెండ్స్‌తో వస్తే ఏకాగ్రత కుదరదని ఒంటరిగా సైకిలుమీద వచ్చాను.

సూర్యాస్తమయం పూర్తయి చీకటి పడగానే వెంటనే బయలుదేరి పోదామనుకున్నాను- కాని ఆ అద్భుత సౌందర్య దృశ్యం పరిశీలిస్తున్న నాకు సమయమే తెలియ లేదు.

వీళ్ళిద్దరూ ఎప్పట్నుంచీ నన్ను వెంబడిస్తున్నారో తెలియదుగాని పరాగ్గావున్న నన్ను ఆ చెట్లు చాటుకు లాక్కుపోయి అఘాయిత్యానికి పూనుకోబోతున్నారు. ఇంతలో ఆపద్బాంధవుడిలా మీరొచ్చారు'' కృతజ్ఞత నిండిన కంఠంతో అతనివైపు చూస్తూ చెప్పిందామె.

ఇద్దరూ అతని మోటార్ బైక్ దగ్గరకువచ్చారు. ఆమె కొద్ది దూరంలోవున్న సైకిలు చూపించింది. ఏదో గుచ్చుకున్నట్లు ఉంది. టైర్ పంచరయింది.

''దీన్ని ఈ చెట్లవారే ఉంచేయండి. తరువాత మా వాళ్ళెవరినైనా పంపి తెప్పించేస్తాను. మనం ఈ బైక్ మీద పోదాం,'' అన్నాడు.

ఆమె అలాగేనంటూ తలూపింది. మోటార్ బైక్ బాణంలా పరుగెత్తించాడు. ఆమె అతని నడుం చుట్టూ చేతులువేసి పట్టుకుంది.

''మీకు మోటార్ బైక్ ఎక్కడం భయమా?''

''అవును, స్పీడ్ గాపోతే మరీ భయం'' చిలిపిగా నవ్వుతూ అందామె.

మరింత వేగంగా నడిపించాడు కామరాజు. ఆమె మరింత గట్టిగా కౌగలించుకుని కూర్చుంది. ఆమె బలమైన

ఎత్తులు అతని వీపును పొడుస్తుంటే అతనిలో ఉద్రేకం పొంగుకొస్తోంది. ఆమె దారి చెబుతుంటే నడిపిస్తూ ఓ ఇంటి ముందు ఆపాడు.

సమయం యేడు గంటలు దాటింది. ఆమె బైక్ దిగుతూ, "ఇదే మా ఇల్లు. రండి లోనికి వెడదాం. కాఫీ తాగి వెళుదురుగాని," అంటూ ఆహ్వానించింది.

అందమైన అమ్మాయి ఆహ్వానాన్ని తిరస్కరించలేక బైక్‌ను గేటు దాటించి లోనపెట్టి ఆమెను అనుసరించాడు.

ఆ ఇంటికి కొద్ది దూరంలో తచ్చాడుతున్న మహేశం గబగబా అక్కడకొచ్చి చూసాడు. ఎవరూ కనిపించక పోవడంతో నీరసంగా నిట్టూర్చాడు.

ఓ యువతీ, యువకుడు మోటార్ బైక్‌పై రావడం చూసాడు తను. వాళ్ళైనా సహాయం చేయగలరేమోనని, కనీసం వివరాలైనా చెప్పగలరేమోనని అనుకున్నాడు. కాని తన దురదృష్టం కొలది వాళ్ళిద్దరినీ కలిసేలోగా లోనికి వెళ్ళిపోయారు.

మళ్ళీ ఎవరైనా వస్తారేమో? యేదో విషయం తెలుసుకోనిదే ఇంటికి వెళ్ళకూడదని నిశ్చయించుకుని ఆ ఇంటికి ఎదురుగావున్న గడ్డి జాగాలో కూర్చుని ఆలోచనల్లో పడిపోయాడు మహేశం.

మహేశం నిరుద్యోగిగా మారి నాలుగేళ్ళు దాటింది. ఉద్యోగాలకు దరఖాస్తులు చేస్తూవున్నా ఏదీ కలసి రావడంలేదు. కొంతమంది అనుభవం కావాలంటారు. అసలు ఉద్యోగాలే దొరకందే అనుభవం ఎక్కడినుండి వస్తుంది? కొన్నిచోట్ల రికమెండేషన్ అవసరంకాగా మరికొన్నిచోట్ల లంచం కట్టవలసి వచ్చింది. అతను ఏదీ చెయ్యలేక పోయినందున యే ఉద్యోగమూ సంపాదించలేకపోయాడు.

ఉదయం అనగా బయలుదేరాడు. ఎక్కడా ఏమీ లాభం లేకపోయింది. అనాలోచితంగా ఇటువైపు వచ్చిన అతడు "పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్" బోర్డు చూడగానే సంబరపడ్డాడు. కాని అప్పటికే సాయంకాలం ఆరుగంటలు కావడంతో ఆఫీసు మూసేసి అందరూ వెళ్ళిపోయారు. ఎవరైనా కనిపిస్తారేమోనని తచ్చాడాడు. కాని ఎవరూ కనిపించలేదు.

తన పిచ్చిగాని ఆఫీసు కట్టేసి వెళ్ళిపోయి ఉంటారు. అందరూ. పోనీ ఉదయం వస్తే? అమ్మోయ్! ఒక్క నిముషంలో ఎన్నోసార్లు ఉద్యోగం తారుమారు కావడం తాను చవిచూసాడు. ఎవరు లేకపోయినా కనీసం నైట్ వాచ్‌మన్ అయినా వుంటాడు కదా? వాడ్ని కలుసుకుని అసలు ఈ ఆఫీసులో యేవైనా ఖాళీలున్నాయా? వుంటే ఎవర్ని పట్టుకుంటే పనవుతుంది? మొ॥ వివరాలన్నీ సేకరించాలి.

అక్కడే నిల్చుని విసుగు పుట్టడంతో కొద్దిగా అటూ-ఇటూ తిరగడం ప్రారంభించాడు. ఎంతదూరం వెళ్ళినా అతని దృష్టి గేటుమీదేవుంది. చాలా సేపయ్యాక దూరంగా వున్న అతనికి ఎవరో ఇద్దరు మోటార్ బైక్ మీదవచ్చి ఆ ఇంటి ముందు ఆగడంతో సంతోషంతో వచ్చేసరికి వాళ్ళిద్దరూ లోనికి వెళ్ళిపోయారు..

ఎవరో ఆ ఇంటినుండి వస్తున్న అలికిడి అవడంతో ఈ లోకంలోకి వచ్చాడు మహేశం. ఇందాక చూసిన అమ్మాయి ఒంటరిగా వస్తోంది.

"మేడమ్" ఆత్రుతగా పిలిచాడు మహేశం.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగిందామె.

"మీరేం అనుకోకపోతే చిన్న ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి..." ఆశగా అడిగాడు.

ఆమె తడబడుతూ "నేనా?" అంది.

"అవును, మీరే" కొంచెం ధైర్యంగా అన్నాడు.

ఆమె ఎందుకో కంగారు పడింది. అతని వాలకం ఆమెకు అనుమానం కలిగించింది. ఎందుకైనా మంచిదని "ఓయస్! రండి మా ఆఫీసులో కూర్చుని మాట్లాడుకుందాం," అంది.

అప్పుడే తనకు ఉద్యోగం వచ్చినంత సంబరపడ్డాడు అతను. మౌనంగా ఆమెను అనుసరించాడు.

ఆమె అతన్ని భూగృహంలోకి తీసుకుపోయింది. ఆ మార్గాలుచూసి ఉలిక్కిపడ్డాడు అతను. ఇదేమిటి ఇలా తీసుకొచ్చింది? ఈ ఆఫీసేమిటి భూగృహంలో వుంది? ఈ ప్రశ్నలన్నీ అతణ్ణి దొలిచేస్తున్నాయి.

"బాస్! ఇతనెవరో ఇన్ఫర్మేషన్ కావాలంటూ నా వెంట పడ్డాడు. అనుమానంవేసి ఎందుకైనా మంచిదని ఇక్కడకు తీసుకొచ్చాను..." అని ఓ బెల్‌బాటమ్ డ్రస్ ధరించిన యువతికి మహేశాన్ని చూపిస్తూ అంది ఆమె.

"ఏం మిస్టర్! సమాచారం కావాలా? నిజం చెప్పు. నువ్వు పోలీసుల మనిషివా?" గద్దించి అడిగిందా బెల్‌బాటమ్ యువతి.

"లేదు మేడమ్! నేను పోలీసు వ్యక్తినికాను. ఉద్యోగంకోసం నాలుగు సం॥లనుండీ ప్రయత్నిస్తున్నాను. మేడమీద బోర్డుచూసి ఉద్యోగ వివరాలు తెలుసుకుందామని గేటు దగ్గర నిల్చున్నాను. అంతే!..." అన్నాడు భయంగా.

అతని చేతిలో ఫైలు విసురుగా లాక్కుని చూసింది ఆ యువతి. అవన్నీ సర్టిఫికెట్లే.

"ఎందుకైనా మంచిది ఆ కామరాజుతో బాటు వీణ్ని బంధించి ఉంచుదాం. మన దర్యాప్తులో పోలీసు వ్యక్తి కాదని తేలితే యేం చెయ్యాలో అప్పుడు ఆలోచిద్దాం," అంది ఆ బెల్ బాటమ్ యువతి.

ఆ యువతి మహేశాన్ని ఓ గదిలోకి తీసుకెళ్ళింది.

"యూ డెవిల్! ఇంత మోసం చేస్తావా? ఆపదలో వున్నావని రక్షిస్తే నువ్విచ్చే గౌరవం ఇదా?..." ఉద్రేకంగా అరిచాడు అదే గదిలో ఓ కుర్చీకి బంధించబడివున్న కామరాజు.

"షటప్!_" అప్పుడే ఆ గదిలోకి ప్రవేశించిన బెల్ బాటమ్ యువతి చాచి లెంపకాయ కొట్టింది. బుగ్గ బూరెలా బుస్సున పొంగి ఐదు వేళ్ళు అచ్చుతేరాయి కామరాజుకి.

"అందమైన అమ్మాయిల్ని భక్షించే నువ్వు వాళ్ళని రక్షిస్తావా? ఆ విధంగా వాళ్ళని మంచి చేసుకుని ఆమెను మోసపుచ్చి అనుభవించి వదిలేయడం నీకు వంశ పారం పర్యగుణం కాదా? నిన్ను ఇక్కడకు రప్పించాలనే ఆ అమ్మాయిచేత నాటకం ఆడించాను. ఆగస్టు 14 వ తేదీ రాత్రి అనుభవం గుర్తుందా?..." క్రోధంగా అడిగిందా బెల్ బాటమ్ యువతి.

ఆ మాట వినగానే భయంతో కామరాజు రోమాలు నిక్కబొడుచుకున్నాయి. చెమటతో ఒళ్లు తడిసిపోయింది.

అంతవరకూ మహేశం ఉనికిని ఆ యువతులిద్దరూ మరచిపోయారు. కామరాజుని చూడగానే మహేశ్‌లో ఉద్రేకం పొంగింది, నరాలు ఉబ్బాయి, మొహం ఎర్రగా కందగడ్డలా తయారైంది.

అంతే! ఉద్రేకంగా రామరాజు దగ్గరకు వెళ్ళి, అతని తలను పట్టికేసి 'ఫెడీ', 'ఫెడీ'మని బాదేసాడు మహేశం.

అదిచూసి ఆ యువతు లిద్దరూ ఆశ్చర్యపోయారు.

"మిస్టర్ మహేశం! యేమిటీ ఆవేశం? ఎందుకలా ఉద్రేకపడుతున్నావు?"

"వీడ్ని ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెట్టాలి. వీడివల్లే నా గీత మరణించింది..." ఉద్రేకంతో ఊగి పోతూ చెప్పాడు మహేశం.

"గీతా? ఆమె ఎవరు?"

"నా ప్రాణంలో ప్రాణం! మేమిద్దరం ఎంతగానో ప్రేమించి పెళ్లి చేసుకోవాలని కూడా నిశ్చయించు కున్నాం. అయితే నాకు ఉద్యోగం లేనందున పెళ్ళి వాయిదాపడుతూ వచ్చింది. గీతకు ఈ రామరాజు తండ్రికి చెందిన 'మీనా టెక్స్టైల్స్'లో ఉద్యోగం వచ్చింది.

ఒకసారి అర్జెంటు పని ఉందని కబురుపెట్టడంతో వీళ్ళింటికి వెళ్ళింది. గదిలో కెళ్లిన ఆమెను వీడు బలవంతం చెయ్యబోగా అందుకు ఆమె ప్రతిఘటించగా, ఫర్వాలేదు పెళ్ళి చేసుకుంటానని మభ్యపెట్టాడట. అయినా లొంగక పోయేసరికి పశుబలంతో లొంగదీసుకున్నాడట.

మర్నాడు ఆమెవిషయమంతా చెప్పి నాదగ్గర భోరు మంది. ఆనాడే వాణ్ణి హత్య చేయాలన్న భావం కలిగింది. అయినా పేదవాడి కోపం పెదవికి చేటుకదా, యేమైనా జరిగింది పీడకలగా మరచిపోయి గీతను నాదానిగా చేసు కోడానికే సిద్ధపడ్డాను. కాని మలినమైన శరీరంతో నా జీవిత భాగస్వామిని కాలేనని చెప్పింది గీత.

తరువాత ఆమె వీడిదగ్గరకు వెళ్ళి, పెళ్ళి చేసుకోమని అడిగితే వ్యంగ్యంగా నవ్వి 'నేను ఎన్నోవాణ్ణి?' అని

అడిగాట్ట. ఆమె వెళ్ళి విశ్వేశ్వరయ్యకు జరిగింది చెబితే తనకు ఉంపుడుగత్తెగా వుండమన్నాట్ట.

ఆ విషయం నాతో చెప్పి, అదే రోజు రాత్రి నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అప్పట్నుంచీ అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను. మీరు నాకు అవకాశం ఇస్తే, వీడ్ని చిత్రవధ చేసి నా పగ తీర్చుకుంటాను..." క్రోధంగా కామరాజువైపు చూస్తూ అన్నాడు మహేశం.

"నీ సంగతి దర్యాప్తు చేసాక నిజమని రుజువయితే నీకు ఉద్యోగం యివ్వడమే కాక పగ తీర్చుకునే అవకాశం ఇస్తాను. అంతవరకూ నిన్ను బంధించక తప్పదు..." అని అతణ్ణి వేరొక గదిలో వుంచి తాళం వేసి మస్తాన్ను కాపలా వుంచి వెళ్ళిపోయింది, ఆ బెల్ బాటమ్ యువతి.

మహేశం గీత జ్ఞాపకాల్లోకి జారిపోయాడు.

7

"ఈ హత్యలు చాలా గందరగోళంగా వున్నాయి. ఎవరు చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో ఆవగింజ తయినా ఆధారం దొరకడంలేదు.

దీనికితోడు ప్రముఖవ్యాపారి విశ్వేశ్వరయ్యగారి కొడుకు కామరాజు ఎలిమెంటరీస్కూలు టీచరు వర్ధనమ్మగారి తమ్ముడు మహేశం రెండురోజులనుంచి కనిపించడంలేదని రిపోర్టు ఇచ్చారు. అప్పుడే పైఅధికారుల హెచ్చరికలు ప్రారంభమయినాయి. ప్రజలు, పత్రికలూ మా అసమర్ధత వేలెత్తి చూపుతున్నారు.

వారం రోజుల్లో ప్రారంభం అయ్యే అసెంబ్లీలో ఈ విషయంపై సభలో చర్చించడానికి కొందరు ప్రజాప్రతి

నిధులు నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. ఈలోగా ఈ కేసుల సంగతి తేలకపోతే యేం జరుగుతుందో మీకు తెలియందికాదు,'' నీరసంగా నిట్టూర్చాడు సుందరం.

''నేను ఇంతవరకూ ఎన్నో కేసులు టేకప్ చేసాను గాని, ఇంత మందకొడిగా దర్యాప్తు ఎప్పుడూ సాగ లేదు. ఒకే వయసులోవున్న యువకుల్ని ఎవరో మాయం చేస్తున్నారు. వారిని అతి దారుణంగా వధిస్తున్నారు. చనిపోయిన ఇద్దరికీ కాలేజీ యూనియన్ విషయాల్లో సంబంధంలేదని, లవ్ ఎఫైర్స్ ఉన్నట్లుకూడా ఖచ్చితంగా యెవరూ చెప్పలేకపోతున్నారని, మా వారి పరిశోధనవల్ల తేలింది. మరి వారి హత్యలకు కారణం? హంతకులు చాలా తెలివిగా వ్యవహరించి మనకు ఎటువంటి ఆధారాలు దొరకకుండా చేస్తున్నారు...'' అన్నాడు డిటెక్టివ్ శ్రీనాథ్.

ఇంతలో శ్రీనాథ్ టేబులుమీద టెలిఫోన్ మోగింది. రిసీవర్ అందుకున్నాడు శ్రీనాథ్.

''హలో! డిటెక్టివ్ శ్రీనాథ్ స్పీకింగ్. ఎవరూ వరధమ్మగారా? చెప్పండి. ఆ! ఎస్.ఐ. సుందరం ఇక్కడే ఉన్నాడు. ఏమిటి? మీ తమ్ముడు యింటికి వచ్చేసాడా?...''

''శవంరూపంలో కాదుగదా?..''ఆదుర్దాగా అడిగాడు సుందరం.

కాదన్నట్లు సంజ్ఞచేసి మళ్ళీ మాట్లాడడం ప్రారంభించాడు.

''మీ తమ్ముడు ఈ రెండురోజులు కనిపించకపోవడానికి కారణం ఏమిటో చెప్పాడా?... లేదు...ఏమడిగినా చిరాకుపడుతున్నాడా... సరే! మా వారిని పంపుతాను'' అంటూ రిసీవర్ పెట్టేసాడు శ్రీనాథ్.

"పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేస్తే నీవు లేవని ఇక్కడకు ఫోన్ చేసారట."

"అమ్మయ్య!ఇతను ప్రాణాలతో ఇంటికి రావడం మన ప్రాణాలకు హాయిగా వుంది."

సుందరం మాటలకు హరి, శ్రీనాథ్ నవ్వారు.

8

హరి, వర్ధనమ్మగారింటికి చేరేసరికి లోపల నుండి గట్టిగా మాటలు వినబడడంతో గుమ్మందగ్గరే నిల్చుండి పోయాడు.

"ఏమిటరా్ నీ చాదస్తం! నేనేం చంటి పిల్లాణ్ణా, తప్పిపోవడానికి? ఆ మాత్రం దానికి పోలీసులు, డిటెక్టివ్‌ల దగ్గరికి పరుగెత్తావ్."

"అవేం మాటలురా? నా కంగారు నీకేం తెలుసు. ఈమధ్య నీ వయసు పిల్లాళ్ళని ఎత్తుకుపోయి చంపేసి పంపుతున్నారట! రెండురోజులైనా కనిపించకపోతే,భయం వేసి వాళ్ళకి రిపోర్టు ఇచ్చాను. ఏవో మన రోజులు బాగున్నాయి కనుక ఆ హంతకులకు చిక్కకుండా రాగలిగావు. సరేలే వెళ్ళి స్నానం చేసిరా..." అందో స్త్రీ కంఠం.

వారిద్దరూ మహేశం, వర్ధనమ్మ అయివుండవచ్చని భావించాడు హరి. నెమ్మదిగా తలుపుతట్టాడు. వర్ధనమ్మ తలుపుతీసి హరిని ఆహ్వానించింది.

"మీ తమ్ముడు తిరిగొచ్చాడటకదా? విషయాలేమైనా చెప్పాడా?..." హరి ప్రశ్నించాడు.

"ఏదడిగినా చిరాగ్గా జవాబిస్తున్నాడు. పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్‌లో ఉద్యోగం దొరికిందిట. నెలకు నాలుగు వందల రూ॥ జీతం. పోన్లెండి...ఇప్పటికైనా మా

కష్టాలు గట్టెక్కుతున్నాయి. ఉండండి, కాఫీ తెస్తాను" అంటూ వంట గదిలోకి వెళ్ళింది.

హరి ఇల్లును పరిశీలించాడు. రెండే గదులు ఉన్నాయి. పెద్దగా ఫర్నిచర్ లేదు. చాలా సామాన్య జీవితం గడుపుతున్నట్టుగా ఆ వాతావరణం చెబుతోంది. ఆమె అన్నట్లు ఇతనికి అంత పెద్ద జీతంతో ఉద్యోగం రావడం వీళ్ళ కష్టాలు గట్టెక్కడమే అవుతుంది.

మహేశం అక్కడికి రావడంతో హరి ఆలోచనలకు అంతరాయం కలిగింది. ఈలోగా వరదమ్మగారు కాఫీ తెచ్చి, ఇద్దరికీ చెరోకప్పు ఇచ్చి హరిని అతనికి పరిచయం చేసింది.

డిటెక్టివ్ అనగానే మహేశం కంగారు పడ్డాడు. అతని చేతులు చిన్నగా వణకడం గమనించాడు హరి.

అయినా వెంటనే సర్దుకుని "మా అక్క అనవసరంగా కంగారుపడి మిమ్మల్ని, పోలీసుల్ని శ్రమపెట్టింది. నేను వచ్చేసాను గనక ఇక మీరు ఈ కేసు వదులుకోవచ్చు. ఇంతవరకూ మీరు పడ్డశ్రమకు వెంటనే ఫీజు చెల్లిస్తాను," అంటూ లోనికి వెళ్ళి ఐదు పచ్చనోట్లు తెచ్చి హరి కిచ్చాడు మహేశం.

వాటిని చూసి హరి ఆశ్చర్యపోయాడు. ఫస్టు తారీకు దాటిన పదిరోజుల్నుంచే తిరిగి ఎప్పుడొస్తుందా అని ఆలోచించే పరిస్థితిలోవున్న అతను ఇంత డబ్బు ఎలా ఇవ్వగలుగుతున్నాడు?

హరి ఆలోచన్లు పసిగట్టినట్టున్నాడు "నేనేం దొంగతనం చేయలేదు లెండి. నాకు రెండు నెలల జీతం అడ్వాన్సుగా ఇచ్చారు. అదే ఇచ్చాను..."

అతనివైపు తీవ్రంగా చూస్తూ "ఆల్ రైట్ మిస్టర్ మహేశం! మంచి ఉద్యోగం దొరికినందుకు చాలా

సంతోషం. పోతే, ఇందులో మేం చేసిన కృషి ఏమీ లేదు గనుక ఫీజు అనవసరం...'' అంటూ డబ్బు వాపస్ చేసి చరచరా వెళ్ళిపోయాడు హరి.

9

మారువేషంలో మహేశాన్ని వెంబడిస్తున్నాడు హరి.

మహేశం టిప్‌టాప్‌గా తయారై పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫీసులోకి వెళ్ళిపోయాడు. హరికి యేం చెయ్యాలో అర్థంకాలేదు. తను అనవసరంగా అతణ్ణి అనుమానిస్తున్నాడా?

ఎలాగో ఇంతవరకూ వచ్చాడుగనుక పూర్తిగా పరిశీలించాలని నిశ్చయించుకున్నాడు. ఆ యింటికి ఎదురుగా ఎటువంటి దుకాణాలు లేవు. ఖాళీ మైదానం, అందులో వరుసగా కొబ్బరిచెట్లు మాత్రమే ఉన్నాయి. ఆఫీసుకి ఎడంవైపుగా కొద్దిదూరంలో ఒకచిన్న తాటాకుపాకలో టీ దుకాణం ఉంది. అది దాటగానే మెయిన్‌రోడ్ తగులుతుంది.

టీ దుకాణంకి వెళ్ళి టీ తాగి ఆ ఆఫీసు గురించి ఎంక్వయిరీ చేసాడు. టీ కొట్టువాడు చెప్పిన విషయాలనుబట్టి అది ప్రారంభించి నాలుగు నెలలే అయిందిట.

''నువ్వెప్పుడయినా ఆ ఆఫీసు నడుపుతున్న వాళ్ళని చూసావా? ఆఫీసులోకి వెళ్ళావా?''

''లేదు బాబూ! నేను ఎవర్నీ చూడలేదు. ఆఫీసులోకి వెళ్ళలేదు. వాళ్ళకి కాఫీ, టీ కావలసివస్తే ఫ్లాస్కు పంపుతారు, అందులోపోసి పంపుతాను.''

''సరే! మా ఫ్రెండు లారీ ఒకటి ఇలా వస్తుందని చెప్పాడు. ఎప్పుడొస్తుందో ఖచ్చితంగా టైమ్ చెప్ప

లేదు. కాబట్టి ఇక్కడే వెయిట్ చేస్తూ వుండాలి. నీకేం అభ్యంతరం లేకపోతే అదొచ్చేవరకూ ఇక్కడే వుంటాను..." అని జేబులోనుండి ఐదు రూపాయలనోటు తీసి వాడికిస్తూ "నేను వెళ్ళేవరకూ తాగే టీలకు, తినే టిఫెన్లకు, తీసుకునే సిగరెట్లకు ఈ డబ్బు ఉంచు. ఇంత కన్నా ఎక్కువైతే ఇచ్చేస్తాను, మిగిలితే అది నీకే..." అన్నాడు హరి.

ఒక్కసారిగా అంత బేరం కళ్ళచూడ్డం చాలా అరుదు కాబోలు వాడి కళ్లు మెరిసాయి. ఓ కుళ్ళ గుడ్డతో అక్కడున్న కుర్చీలలో ఒకదాన్ని బాగా తుడిచివేశాడు. దాన్ని గుమ్మం దగ్గర వేసుకుని సాయంత్రంవరకు ఆఫీసు గేటువైపు చూస్తూ కూర్చున్నాడు హరి.

హరి దృష్టి అంతా ఆఫీసు గేటు మీదేవుంది.

ఆఫీసు మూసేవేళ కావడంతో అందులోనుండి ఉద్యోగస్తులు జంటలు, జంటలుగా కలిసి వెళ్ళిపోతున్నారు. వాళ్ళంతా స్త్రీలే.

మరో పావు గంట గడిచినా మహేశం జాడలేదు. నెమ్మదిగా లేచి ఆఫీసు దగ్గరకొచ్చాడు. మేడమీద కిటికీ తలుపులన్నీ వేసేసివున్నాయి. అంటే ఆఫీసు మూసేసారన్నమాట. మహేశం ఏమైనట్టు?

మళ్ళీ టీ దుకాణం దగ్గరకువెళ్ళి స్ట్రాంగ్ టీ తాగాడు. మెల్లిగా చీకట్లు ముసురుకుంటున్నాయి. ఇక ఈ ముసుగులో గుద్దులాటకంటే సరాసరి ఆఫీసులోకి వెళ్ళిపోయి అనుమానం నివృత్తి, చేసుకుంటే?

ఇంతలో గేటు దగ్గర యేదో శబ్దం అయింది. గేటు దాటివచ్చిన మహేశం తలవంచుకుని గబగబా వస్తున్నాడు. ఒక వారగా తప్పుకున్నాడు హరి.

మహేశం అటుగా వస్తున్న ఖాళీ ఆటో ఎక్కి పోయాడు.

హరి అటూ యిటూ చూసాడు. ఏ వాహనం కని పించలేదు. పరుగెత్తాడు. ఇరవై గజాలు పరుగెత్తగానే పక్క సందులోనుండి ఓ ఖాళీ ఆటో వస్తూ కనిపించింది.

దాన్ని ఆపి, మహేశం ఎక్కిన ఆటో చూపిస్తూ "ఆ ఆటోని అతనికి తెలియకుండా వెంబడించాలి. అదె క్కడ ఆగితే అక్కడ ఆపేయ్. నీకు మామూలుగా అయ్యే ఛార్జీకన్నా పది రూపాయలు ఎక్కువగా ఇస్తాను" అన్నాడు హరి.

ఆటోవాడు హుషారుగా ఈల వేసి వెంబడించడం ప్రారంభించాడు.

మహేశం ఎక్కిన ఆటో ఓ పెద్ద భవంతి ముందు ఆగింది. మహేశం గూర్ఖావాడికి యేదో చెప్పి, లోనికి వెళ్ళిపోయాడు.

కొద్ది దూరంలో ఆటో ఆపించాడు హరి. వాడికి ఛార్జీతోపాటు పది రూ॥లు చెల్లించి "నువ్వు ఈ వీధి చివర్న వెయిట్ చేస్తూవుండు. నీకో పది రూ॥ అడ్వాన్స్‌గా ఇస్తాను. అరగంట దాకా చూడు. రాకపోతే వెళ్ళిపో. కాని ఈలోగా చెక్కేసావంటే, నీ ఆటో నంబరు బాగా జ్ఞాపకం ఉందిలే. ఏం జరుగుతుందో అప్పుడు చూద్దువుగాని," అని హెచ్చరించి పంపేశాడు హరి.

గబగబా ఆ భవంతివైపు నడిచాడు. గూర్ఖాని ఎందుకో? ఎవరో? పిలిచినట్టున్నారు గేటు దగ్గర లేడు.

ఒకసారి అటూ-ఇటూ చూసి ఎవరూ గమనించడం లేదని గమనించి గబుక్కున గేటుదాటి చెట్లవారకి వెళ్ళి పోయాడు హరి.

చెట్ల వారనుండి పాక్కుంటూ ఒక గది దగ్గరకు వెళ్ళాడు. ఆ గదిలోనుండి యేవో మాటలు వినిపించాయి.

"అయితే నా కొడుకు ఎక్కడున్నాడు? ఎందుకు దాచిపెట్టారు?" విశ్వేశ్వరయ్య కోపంగా ప్రశ్నించాడు.

"అదేం పిచ్చి ప్రశ్న. డబ్బున్న వాడి కొడుకును ఎందుకు దాస్తారు?" మహేశం నవ్వుతూ అన్నాడు.

"డబ్బుకోసమా? ఇప్పుడే పోలీసులను పిలిచి నిన్ను అప్పగిస్తే యేం చేస్తావ్?"

"నేను జీవితంలో తెగించేసాను. వాళ్ళు నన్ను జైలులో పెడతారు. నేను మరి ఉద్యోగం కోసం వెతుక్కోనవసరంలేదు. రాకపోతే నీ కొడుకు అడ్రస్సే ఉండదు."

"ఏం చేస్తారు? చంపేస్తారా? నిన్ను షూట్ చేసి... సరే తగువెందుకు...నీకో ఇరవై వేలిస్తాను...నా కంపెనీలో ఉద్యోగం ఇస్తాను...నాతో చేతులు కలుపు... వాడెక్కడున్నాడో చెప్పు... పోలీసులతో చెప్పి వాళ్ళని బంధించి వాళ్ళ పీడలేకుండా చేసుకుందాం."

"శభాష్! విశ్వేశ్వరయ్యా! శభాష్! ఇంత పెద్ద వాడివి ఎలా కాగలిగావో అర్థమయింది. ఇప్పుడు నాతో చేతులు కలిపి నీ అవసరం కాగానే కుక్కను తరిమినట్టు తరుముదామనా? నక్కజిత్తులు మాని అసలు విషయానికిరా. మరో పదిహేను నిముషాలలో లక్ష రూ॥తో నాతో బయలుదేరి రాకపోతే నీ కొడుకు శరీరంలో యే భాగానికి ఆ భాగం వేరుచేసి రేపు పార్సిల్ పంపుతారు..." అని మహేశం హెచ్చరించాడు.

"సరే నీ షరతుకు అంగీకరిస్తున్నాను. ఐదు నిముషాలు అలా కూర్చో..." అన్నాడు విశ్వేశ్వరయ్య.

మరో అయిదు నిముషాల్లో వాళ్ళిద్దరినీ మోసుకుంటూ కారు కదలిపోయింది.

హరి పరుగెత్తుకుని వీధి చివర్న ఉన్న ఆటోవాణ్ని పిలిచి, పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్‌కి తీసుకు పొమ్మన్నాడు.

మధ్యలో ఓ పబ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గర ఆటో ఆపి, శ్రీనాథ్‌కు ఫోన్ చేసి జరిగిందంతా చెప్పాడు.

"మరో గంటలో నా దగ్గర్నుంచీ ఎటువంటి సమాచారం రాకపోతే వెంటనే బయలుదేరి రండి..." అని మళ్ళీ ఆటో ఎక్కాడు.

ఆటోని రోడ్డు చివరే ఆపి, ఫేర్ చెల్లించి పంపేశాడు.

పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫీసు ముందు విశ్వేశ్వరయ్య కారు లేకపోవడంతో తికమకపడ్డాడు హరి. వాళ్ళు ఇక్కడికి రాలేదా? మరెక్కడికైనా వెళ్ళారా? విశ్వేశ్వరయ్య కొడుకును ఎక్కడ దాచారు? ఇక్కడ కాస్తే అతని కారేది?

బహుశా ముందు జాగ్రత్తకోసం కొద్ది దూరంలోనే కారాపి నడిపించి తీసుకొచ్చాడేమో మహేశం. ఎలాగో శ్రీనాథ్ గార్ని గంట పోయాక రమ్మన్నాడు గనుక ఈలోగా ఈ భవనాన్ని పరీక్షిద్దాం" అనుకుంటూ ఆ ఇంటి ఆవరణలోకి వెళ్ళాడు.

కుడివైపాక సందు, ఎడమవైపాక సందు కనిపించాయి. రెండు చోట్లా దీపాలులేవు. ఎటువైపు వెళ్ళాలా అని కాస్సేపు ఆలోచించి, ఎడమవైపు సందులోకి వెళ్ళాలని నిశ్చయించుకుని తడుముకుంటూ చీకటిగావున్న ఆ సందు దగ్గరకు చేరాడు.

ఇంతలో యేదో శబ్దం అయి వెనక్కి తిరగబోయాడు,

కాని అప్పటికే ఆలస్యం అయింది. నెత్తిమీద యేదో బరువుగా పడడంతో స్పృహ తప్పిపోయాడు హరి.

10

"ఏడీ నా కొడుకెక్కడ? త్వరగా మీ డబ్బు తీసుకుని వాణ్ని అప్పగించండి." అసహనంగా కేకలేసాడు విశ్వేశ్వరయ్య.

"ముందా కేకలు తగ్గించి అలా కూర్చో. వెళ్ళి మా బాస్‌తో మాట్లాడి వస్తాను..." అని అతణ్ని ఆ గదిలోనే వుంచి వేరొక విశాలమైన గదిలోకి వెళ్ళాడు మహేశం.

అక్కడ ఒక కుర్చీకి బంధించబడివున్నాడు కామరాజు. అతనికి దగ్గరలో పెద్ద ఇటుకల పొయ్యిమీద అతి పెద్ద మూకుడిలో నూనె సలసలా కాగుతోంది. అదెందుకో అర్థం కాలేదు మహేశానికి.

ఆ గదిలో ఓ వార నిల్చునివుంది బెల్‌బాటమ్ యువతి. ఆమె వెనుక భాగమే కనిపిస్తోంది మహేశానికి.

"బాస్! వాడొచ్చాడు."

"ఈ గదిలోకి తీసుకురా." చాలా కఠినంగా ఉంది ఆమె కంఠం.

లోపలికొచ్చిన విశ్వేశ్వరయ్యకి ఆమె వెనుక భాగమే కనిపించడంతో ఆమె ఎవరో అర్థం కాలేదు.

"మేడమ్! నువ్వెవరో తెలియడంలేదు. అయినా నాకది అనవసరం. నీను కావలసింది డబ్బేగా. ఇదిగో తీసుకుని, ఇక నా కొడుకుని వదిలెయ్."

"అబ్బా! ఏం ప్రేమ? నిజంగా నీ పుత్ర ప్రేమకి ఇవే నా జోహారులు. నీ కొడుకు ప్రాణం నీకు తీపి. కాని ఇతరుల ప్రాణాలతో, మానాలతో చెలగాటలు ఆడతావ్.

మిస్టర్ మహేశం! ఇతణ్ని కూడా కుర్చీకేసి బంధించు"
వెనక్కి తిరక్కుండానే ఆజ్ఞాపించింది ఆమె.

మరు క్షణంలో అతణ్ని కుర్చీకేసి బంధించాడు. విశ్వేశ్వరయ్య తిడుతూ విడిపించుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు. కామరాజు తండ్రి వంక జాలిగా చూడడం తప్ప, ఏమీ చేయలేకపోయాడు.

ఆమె గిరుక్కున వెనక్కి తిరిగింది. ఆమెను చూడగానే విశ్వేశ్వరయ్య గతుక్కుమన్నాడు.

"నువ్వు...నువ్వు..."

"ఆ నీ కామదాహానికి, నీ కొడుకు పశుబలానికి ఆహుతైపోయిన రీటాని...గుర్తున్నానా?..." రౌద్రంగా అడిగింది ఆమె.

"అయితే నువ్వు సముద్రంలో పడి చావలేదా?" కంపిస్తున్న స్వరంతో అడిగాడు విశ్వేశ్వరయ్య.

"లేదు. నీ పాలిట మృత్యుదేవతను కావడం కోసం బ్రతికేవున్నాను. నీలాంటి కామాంధులకు బుద్ధి చెప్పడానికే ఇంకా వున్నాను."

"అయితే నన్నేం చేస్తావ్?".

"భయపడుతున్నావా? చంపుతానని. చంపనులే నీ కళ్ళముందే నీ కొడుకుని చిత్రవధ చేసి ఒక్కొక్క అంగమే నరుకుతూ ఆ నూనెలో వేయించి నా కసి తీర్చుకుంటాను. ఆ దృశ్యం చూసి నీకు మతిచలించి పిచ్చివాడిలా గెంతుతుంటే పగలబడి నవ్వుకుంటాను."

"నో...నో...అలా జరగడానికి వీల్లేదు. ఆ ఘోరం నేను చూడలేను. నన్ను ముందు షూట్ చేసి చంపేయ్!"

ఇంతలో మస్తాన్, హరని తెచ్చి కిందపడేసి, కదలకుండా తాళ్ళతో కట్టేసాడు.

"ఏ డివడో సందులో తచ్చాడుతుంటే స్పృహ తప్పించి తెచ్చేసాను..." అన్నాడు మస్తాన్.

మస్తాన్‌ను చూడగానే గుండెలో రైళ్ళు పరిగెత్తాయి విశ్వేశ్వరయ్యకి.

విశ్వేశ్వరయ్యను చూస్తూనే పళ్ళు పటపటలాడించాడు మస్తాన్. కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రగా మారిపోయాయి. ఆవేశంగా రీటావైపు చూశాడు.

"మస్తాన్! ఈరోజు నీ కసి, నా కోపం తీరే సమయం వచ్చింది. వెంటనే పదునైన కత్తి తీసుకురా! ఈ శ్యామరాజుగాడి శరీరంలో ప్రతీ అంగమూ తెగ్గోసి ఆ నూనెలో వేయించు. అది చూసి ఈ విశ్వేశ్వరయ్యగాడు కుమిలి, కృశించిపోవాలి..." అని తీవ్రమైన స్వరంతో ఆజ్ఞాపించింది రీటా.

మస్తాన్ కత్తి తేవడానికి వెళ్ళిపోయాడు. ఈలోగా వారికి తెలివొచ్చింది.

"మహేశం! ఏమిటిదంతా? ఏదో ఉద్యోగం దొరికిందన్నావు? ఇదేనా? ఇలా అందర్నీ బంధించారెందుకు?"

ఆ కంఠం వినగానే ఉలిక్కిపడ్డాడు మహేశం.

"ఓ డిటెక్టివ్ శ్రీనాథ్ అసిస్టెంట్ వారిగారా? మీరు వాపై నిఘా మానలేదన్నమాట. నా ఉద్యోగం సంగతి నీ కనవసరం. మర్యాదగా నోరు మూసుకుని పడుండు" అని కసిరికొట్టాడు.

"ఓహో! శ్రీనాథ్ గారి అసిస్టెంటా...?" అని తల పంకించింది రీటా.

మరో రెండు నిముషాల్లో మస్తాన్, తిరిగొచ్చాడు. వారి యెలా విడిపించుకోవడమా? అనే ఆలోచనలో పడ్డాడు.

"ఊ! కానీయ్!" అంది రీటా.

'ఫట్'మని కామరాజు కుడిజబ్బ తెగి అంతదూరంలో పడింది. బాధతో గిలగిలా తన్నుకున్నాడు కామరాజు. పిచ్చివాడిలా కేకలుపెట్టాడు విశ్వేశ్వరయ్య. హరి ఆ దృశ్యం చూడలేక కళ్ళు మూసుకున్నాడు.

కిందపడ్డ చేతిని సలసల కాగుతున్న మూకుళ్ళో వేసాడు మస్తాన్. బజ్జీలా వేగిపోతోంది ఆ చెయ్యి.

ఆ భయంకరదృశ్యం చూడలేక గావుకేక లేస్తున్నాడు విశ్వేశ్వరయ్య. ఎప్పుడూ అటువంటి సంఘటనలు చూసి ఉండకపోవడంతో తల పక్కకు తిప్పేసాడు మహేశం.

తన కళ్ళముందే అంతటి దారుణం జరుగుతుంటే ఏమీ చెయ్యలేని తన అసమర్థతకు కోపం వచ్చింది హరికి. మస్తాన్, రీటా మాత్రం వికటాట్టహాసాలు చేస్తున్నారు.

చివరకు హరే తేరుకుని "రీటా! నీకు వీళ్ళపై ఎంత పగా, ద్వేషం, కక్షా ఉన్నా యిలా దానవుల్లా ప్రవర్తించడం అన్యాయం. అసలు మీరెందుకింత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తున్నారు? ఇంతకుముందు జరిగిన రెండు హత్యలూ మీరు చేసినవేనా?..." ఇలాంటి ప్రశ్నలతో మెల్లిగా మాటల్లో దించితే ఈలోగా శ్రీనాథ్ గారు రావచ్చు, అని ఆలోచిస్తున్నాడు హరి.

"మైడియర్ యంగ్ డిటెక్టివ్! ఎన్నో కేసులు అవలీలగా పరిశోధించగలిగిన మీరు, ఈ కేసులో అవగింజంత అయినా పరిశోధన చెయ్యలేకపోయారు కదూ? ఈ హత్యలు చాలా రోజులనుండి పకడ్బందీగా వేసుకున్న ప్లాన్ ప్రకారం జరిగినవి.

ఈ విశ్వేశ్వరయ్యా, వాడి కొడుకు కామరాజు గాళ్ళకు స్త్రీ అంటే ఒక భోగవస్తువు మాత్రమే. కంటికి కనిపించిన అందమైన స్త్రీలను అనుభవించి,విసిరి పారెయ్యడం

వీళ్లకొక హాబీ. అందులో సంసార స్త్రీ అయినా, పెళ్ళికాని యువతైనా వీళ్లకి ఎటువంటి పట్టింపులేదు.

ఈ మస్తాన్ వీడింట్లోనే పనిచేసేవాడు. ఇతని అందమైన భార్య రజియా వీడి దృష్టిలో పడి వాడి కామదాహానికి బలైపోయింది. తిరగబడిన మస్తాన్‌పై దొంగ సాక్ష్యాలు సృష్టించి, ధనాన్ని, పలుకుబడిని వినియోగించి చేయని దొంగతనంకి మస్తాన్‌ను జైలుపాలుచేసాడు ఈ నీచుడు.

పగతో జైలులో కుమిలిపోతున్న మస్తాన్ జైలులో నుండి కొంతమందితో తప్పించుకుని పారిపోయాడు. ఒక బాంకు దొంగతనంలో తన వంతు వచ్చిన వాటాతో ఈ యిల్లు కొనుక్కొనిఉంటూ విశ్వేశ్వరయ్యపై పగ తీర్చుకోడానికి పథకాలు వేస్తున్నాడు మస్తాన్.

ఈ విశ్వేశ్వరయ్య కంపెనీ ఒకదాంట్లో స్టెనోగా పని చేస్తున్న నన్ను పనుందని ఒకరోజు అర్జెంటుగా కబురు చేసి తనింటికి రప్పించాడు. నాకు అనేక ప్రలోభాలు చూపించి లొంగదీసుకోబోయాడు. కాని నేను ప్రతిఘటించాను. అయినా పశుబలంతో నా మానాన్ని దోచుకున్నాడు.

అదే సమయంలో యీ కామరాజు, రమణ్ మురళీలు కూడా అక్కడకు రావడం జరిగింది. నన్ను చూసి పిచ్చివాళ్ళయిపోయారు.

నా శరీరాన్ని ఫుట్‌బాలులా విచక్షణ లేకుండా పశువుల్లా అనుభవించి, మలినమైవున్న నా శరీరాన్ని మరింత మలినం చేసేసారు వాళ్ళు.

ఏమీ చెయ్యలేక ఆత్మహత్య చేసుకోడానికై సముద్రపు ఒడ్డుకువెళ్ళిన నన్ను విచిత్రంగా కలిసిన ఈ మస్తాన్ వారించి విషయం తెలుసుకున్నాడు. ఇద్దరం వీడిమీద పగ

తీర్చుకోవాలని నిశ్చయించుకున్నాం. వెంటనే అయితే మామీద అనుమానం కలిగే అవకాశం వుంటుందని కొంతకాలం ఆగాం.

వీళ్ళకి ఆడపిల్లను చూస్తే ఒంటిమీద బట్ట నిలవదు. ఈ కామాంధులను వారిద్వారా మా వలలోకి లాగాలని నిశ్చయించి, పద్మా ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభించి అందమైన అమ్మాయిలకు ఉద్యోగాలిచ్చాం. ఈ విశ్వేశ్వరయ్య, కామరాజు, రమణ్, మురళీల ప్రతి చర్య గమనిస్తూ వాళ్ళని ఎలా లోబరచుకోవాలో ఆ యువతులకు ట్రయినింగ్ ఇచ్చాము.

ఊహించినట్లుగానే రమణ్, మురళి మా వలలో పడడం, వాళ్ళని చిత్రవధ చేసి మా కసి తీర్చుకోడం జరిగింది.

ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం కనుక్కుంటామని, ఈ కామరాజును వలలో వేసి యిక్కడకు తెచ్చిన అమ్మాయి వెనక ఈ మహేశం పడగా, ఆమె అనుమానంతో మాకు అప్పగించింది. లోనికి వచ్చి కామరాజుని చూసి ఉద్రేకపడ్డాడు అతడు.

తన ప్రియురాలి జీవితాన్ని నాశనం చేసిన వీడిపై పగ సాధించేందుకు మాతో చేతులు కలపడానికి సిద్ధపడ్డాడు.

అతడిగురించి, అతని ప్రియురాలి కథను గురించి వాకబు చేసి, అతను చెప్పింది నిజమే అని తేలాక మాతో అతడ్ని కలుపుకోడానికి అంగీకరించాము.

అప్పటికే విశ్వేశ్వరయ్య తన కొడుకు కనిపించడం లేదని పోలీసులకు రిపోర్టు ఇవ్వడం, అంతకుముందు జరిగిన రెండు హత్యలతో పోలీసుల గాలింపు ఎక్కువగా ఉంటుందని, ఆలస్యం చేస్తే లాభం లేదని, వెంటనే విశ్వే

శ్వరయ్యకు యిక్కడకు తెమ్మని మహేశాన్ని పంపిం చాము. ఎక్కడ పొరబాటు జరిగిందో తెలియదు గాని నువ్వు ఇక్కడకు రాగలిగావు.

స్త్రీ అంటే కేవలం విలాస వస్తువుగా ఆటబొమ్మగా భావించే ఇలాంటి కామాంధులకు, నీచులకు బుద్ధి చెప్ప డమేగాక వీళ్ల హత్యలతో ఇటువంటి అకృత్యాలకు పాల్పడేవాళ్ళ గుండెలు బద్దలు గొడతాను. ఈ కామ రాజును చిత్రవధ చేస్తాను...'' ఆవేశంతో ఊగిపోయింది రీటా.

"మిస్! నీకు జరిగిన అన్యాయానికి నేను ఎంతో విచారి స్తున్నాను. నువ్వు పగ తీర్చుకోవాలి అని అనుకోడంలో తప్పులేదు. కాని వీళ్లను శిక్షించడానికి న్యాయస్థానాలు, చట్టాలున్నాయి. వాటిని నీ చేతుల్లోకి తీసుకుని నువ్వే వీళ్ళని శిక్షించాలనుకోవడం అక్రమం...'' అన్నాడు హారి.

"చట్టం? న్యాయం? ఎక్కడున్నాయి ఆ రెండు? చట్టాలు పేదలను మాత్రమే శాసిస్తాయి, కాని వాటినే శాసించగలరు ఈ విశ్వేశ్వరయ్యలాంటివాళ్ళు. లేకపోతే ఏ నేరం చేయని మస్తాన్ దొంగగా జైలుశిక్ష అనుభవిం చడమేమిటి? ఎన్నో అక్రమాలుచేస్తున్న వీళ్ళు హాయిగా ఉండడమేమిటి? వాటిమీద నమ్మకం నశించిపోయింది. మస్తాన్ వెంటనే ఈ కామరాజుగాడి తల తెగ్గొట్టి, ఆ మూకట్లో వెయ్!'' అని ఆజ్ఞాపించింది రీటా.

ఫట్ మని ఫుట్ బాలులా ఎగిరిపడింది మూకుడులోకి కామరాజు తలకాయ.

హారికి కడుపులో దేవినట్లయింది. తన ప్రయత్నం అంతా వృథా అయినందుకు బాధపడుతున్నాడు.

ఆ దృశ్యం చూడగానే కేక లేసుకుంటూ స్పృహతప్పి పోయాడు విశ్వేశ్వరయ్య.

ఇంతలో పైభాగాన పోలీసు విజిల్సు, బూట్ల చప్పుళ్ళు వినిపించాయి. హరి ముఖం వికసించింది.

మహేశం, మస్తాన్ రీటావైపు కంగారుగా చూస్తున్నారు. వారిద్దర్నీ పారిపోమని చెపుతోంది ఆమె. అయినా వాళ్ళు కదల్లేదు.

"శ్రీనాథ్ ..." గట్టిగా అరిచాడు హరి.

పైన బూట్ల శబ్దం ఆగింది. మళ్ళీ గట్టిగా అరిచాడు హరి.

మస్తాన్ ఆవేశంగా కత్తి తీసుకుని హరిమీదకు పోబోయాడు. కాని రీటా అతడ్ని వారించింది. మంత్రం వేసినట్లు ఆగిపోయాడు మస్తాన్.

రీటా చిటికెనవ్రేలుగోరు నోట్లో పెట్టుకొని కసిక్కున కొరికింది. అంతే! రీటా శరీరం క్షణాలలో నల్లగా మారి నురుగలు కక్కుతూ నేలకూలింది. హరి, మస్తాన్, మహేశం బ్రాన్పడిపోయారు.

ఇంతలో తలుపు తెరుచుకున్న శబ్దం అవడంతో అందరూ ఆవైపు చూశారు. డిటెక్టివ్ శ్రీనాథ్, సుందరం పోలీసులు బిలబిల్లాడుతూ కిందకు దిగారు.

అక్కడ దృశ్యాన్ని చూసి అదిరిపడ్డారు వాళ్ళు. మూకుళ్ళో కామరాజు తలకాయ బూరెలా వేగిపోతోంది.

—: ఐపోయింది :—